


19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 9 ఫిబ్రవరి 2026 పేజీలు 10


# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ బలం

## మంత్రి వివేక వెంకటస్వామి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఉచిత బస్సు, సన్నబియ్యం, ఆరు గ్యారంటీలతో పేదల చెంతకు పాలన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం ఖాయం అని మంత్రి వివేక వెంకటస్వామి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక గనుల శాఖ మంత్రి డా. శ్రీ వివేక వెంకటస్వామి, టిజిఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్, ఇంద్రేశం కోఆర్డినేటర్ పారిజాత నరసింహ రెడ్డిలతో కలిసి టిపిసిసి అధికార ప్రతినిధి, ఇస్నాపూర్ మున్సిపాలిటీ కోఆర్డినేటర్ డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. పాశమైలారం, ఇస్నాపూర్, రుద్రారం, లక్డారం, చిట్కుల్ కార్నర్ ప్రాంతాల్లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లలో నాయకులు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక వెంకటస్వామి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా

మిగతా 2లో

# ఘనంగా శ్రీ కట్టమైసమ్మ తల్లి జాతర మహోత్సవం



కొంపల్లి మేజర్ న్యూస్ : సురారం ప్రాంతంలో భక్తి శ్రద్ధలతో శ్రీ కట్టమైసమ్మ తల్లి జాతర మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జాతర మహోత్సవానికి బి.ఆర్.ఎస్. ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ఉంటే అన్ని ఉన్నట్లేనని, నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం, శాంతి, అభివృద్ధి కోసం ప్రార్థించానని తెలిపారు. మన సంప్రదాయాలు, సంస్కృతి మనకు ఆత్మగౌరవాన్ని ఇస్తాయని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. అనంతరం జాతర నిర్వహణ ఏర్పాట్లపై నిర్వాహకులను అభినందిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, జిల్లా ఫిషరీస్ చైర్మన్ మన్నే రాజు, వారాల వినోద్, యాది రెడ్డి, కె.శ్రీనివాస్ రెడ్డి, రాఘవ్ రెడ్డి, బాబు గౌడ్, సాయి గౌడ్, రాజ్ కుమార్, జానకి రామ్, కోలా శ్రీకాంత్, అజయ్, సంపత్, దినేష్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలె శ్రీకాంత్, సీనియర్ నాయకులు బౌరంపేట్ శ్రీనివాస్ రెడ్డి, కుంట సిద్ది రాములు, సమ్మయ్య నేత, గుబ్బాల లక్ష్మినారాయణ, సాయి రామ్ రెడ్డి, ఘనీ, ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హాస్టల్స్ కట్టకుంటే ప్రజా భవనాన్ని కబ్జా చేస్తాం

- ప్రభుత్వ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి
- ప్రభుత్వం స్థలాలు కేటాయిస్తే కేంద్రం నుంచి నిధులు తెస్తాం
- అమ్మాయిలకు రూ.1000, అబ్బాయిలకు రూ .500 స్టైఫండ్ ఇవ్వాలి
- ఉద్యోగులు, వర్కర్లకు వసతులను పెంచాలి
- హాస్టల్స్‌పై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించాలి
- వారంలో రెండు హాస్టల్‌లను సందర్శిస్తా
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్న హాస్టళ్లకు సొంత భవనాలు కట్టకుంటే ప్రజా భవనాన్ని కబ్జా చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశం, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజి అధ్యక్షతను జరిగిన 14 బీసీ సంఘాల సమావేశానికి ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో నడుస్తున్న 325 హాస్టల్లు, 320 బీసీ గురుకులాలకు హాస్టల్లు ప్రారంభించి 27 సంవత్సరాలు అవుతున్న సొంత భవనాలు నిర్మించలేకపోవడం దుర్మార్గమని విమర్శించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ పిల్లల చదువులను ఓర్వలేక, వారి జీవితాలను నరకప్రాయంగా మారుస్తున్నారని ఆవేదన చెందారు. ఐదుగురు ఉండాల్సిన గదుల్లో 20 నుంచి 30 మంది ఉండటం అమానుషమన్నారు. 200 నుంచి 300 మంది విద్యార్థులకు ముగ్గురు ఉద్యోగులు చాలరని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు కడుతున్న పాలకులు, ఈ బిడ్డల కోసం సొంత హాస్టల్ ఎందుకు కట్టరని ప్రశ్నించారు. ఇకనుంచి వారంలో రెండు హాస్టల్ లను సందర్శిస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థలం చూపిస్తే ప్రధానమంత్రి తో మాట్లాడి నిధులు

మిగతా 2లో

# మార్చి 29న పర్వత్‌నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : సుమారు రెండు దశాబ్దాల పాటు పర్వత్‌నగర్ ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన పర్వత్‌నగర్ వాసులకు పదవిలో ఉన్న లేకున్నా పర్వత్‌నగర్ ప్రజల కోసం నిరంతరం సేవ చేయడానికి కృషి చేస్తానని సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ షరీఫ్ బాబా పేర్కొన్నారు. ఆదివారం గాయత్రీనగర్ డివిజన్, పర్వత్‌నగర్ మినీ ఫంక్షన్‌హాల్‌లో సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు బాబా మాట్లాడుతూ హైటెక్ సిటీకి కూతవేటు దూరంలో ఉన్న పర్వత్‌నగర్‌ను అభివృద్ధి చేయడంలో తనకు రెండు దశాబ్దాల పాటు అభివృద్ధి కోసం సహకరించిన స్థానిక ప్రజా ప్రతినిధులు జిహెచ్‌ఎంసిలోని వివిధశాఖ అధికారులకు, పర్వత్‌నగర్ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. పండుగలు పర్వదినాలను దృష్టిలో ఉంచుకుని మార్చి 29న ఎన్నికలు నిర్వహించడానికి సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియను త్వరలో ప్రకటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.రాజారావు, శ్రీనివాస్ యాదవ్, సి.సుంకన్న, మొగలిరాజు, పార్వతమ్మ, లక్ష్మి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక వాతావరణంలో శ్యామ్ బాబా నిషాన్ రథ్ యాత్ర



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 8 : బాబా శ్యామ్ (శ్రీ కృష్ణుడు) భక్తుల కోరికలన్నీ నెరవేరుతాయని నమ్ముతూ ఫల్గుణి ఏకాదశి వేడుకలలో భాగంగా హైదరాబాద్ మహానగరంలో ఆదివారం జరిగిన "బాబా శ్యామ్ నిషాన్ (జండా) రథ్ యాత్ర" అపూర్వమైన స్థాయిలో నగరం అంతటా భక్తి వాతావరణాన్ని సృష్టించి మంత్రముగ్ధులను చేసింది. శ్రీ శ్యామ్ మందిర్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన "బాబా శ్యామ్ నిషాన్ (జండా) రథ్ యాత్ర" హైదరాబాద్, చార్మినార్, మహాదేవ్ మందిరం వద్ద రథంపై అత్యంత ప్రత్యేకమైన పూల అలంకరణతో ఉన్న బాబా శ్యామ్ కు హారతి ఇచ్చిన అనంతరం రథాన్ని లాగుతూ కుంకుమ, తెలుపు, ఎరుపు, పసుపు, నీలం, ఆకాశ నీలం, ఆకుపచ్చ, గులాబీ రంగుల జండాలను చేతబూని వేలాదిమంది భక్తులతో అత్యంత చాలా పవిత్రమైనదిగా పరిగణించబడే "బాబా శ్యామ్ నిషాన్ (జండా) రథ్ యాత్ర" ప్రారంభమైంది. రథంతోపాటు ఆకర్షణీయమైన శకటాలతో, ఉర్రుతలూగించే ప్రపంచ ప్రసిద్ధ గాయకుడూ కన్నయ్య మిట్టల్ భక్తి పాటలతో ప్రారంభమై చార్మినార్ మహాదేవ్ మందిరం నుండి కాచిగూడ శ్రీ శ్యామ్ బాబా మందిరం వరకు సాగిన కాలినడక యాత్రకు వివిధ మార్గాల్లో పూల వర్షం కురిపిస్తూ భక్తులు నిషాన్ యాత్రకు ఘన స్వాగతం పలికారు. భక్తులు నిజమైన హృదయంతో శ్యామ్ బాబాను స్మరిస్తూ, జై శ్రీ శ్యామ్ అని నినాదాలు చేస్తూ, కీర్తనలు, శ్లోకాలు, నృత్యకారులు, భజనల స్వరాలకు అనుగుణంగా నృత్యం చేస్తూ, రంగులు విసురుకుంటూ శ్యామ్ బాబా స్ఫూర్తితో నింపారు. బాబా శ్యామ్ పట్ల తమ అచంచలమైన భక్తిని, విశ్వాసాన్ని వ్యక్త పరుస్తూ వేలాదిమంది భక్తులు తమ నిషాన్ (జండా) లను కాచిగూడ శ్రీ శ్యామ్ మందిర్ లో సమర్పించారు. బాబా శ్యామ్ రథశోభ యాత్ర కమిటీ చైర్మన్ ఇంద్రకరణ్ అగర్వాల్, వైస్ చైర్మన్లు రామ్‌దేవ్ అగర్వాల్, పురుషోత్తం దాస్ గోయల్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యంత వైభవంగా నిర్వహించిన బాబా శ్యామ్ రథయాత్రలో భక్తుల వెల్లువ, భక్తికి ఒక అపురూప దృశ్యం అని, దుఃఖాలు, బాధలు తొలగిపోతాయని, అచంచలమైన విశ్వాసంతో కాలినడకన నిషాన్ యాత్ర చేసే భక్తులపై బాబా శ్యామ్ ప్రత్యేక ఆశీస్సులు ఉంటాయని తెలిపారు. రాజస్థాన్, ఖాటు ధామ్‌లో బాబా శ్యామ్ రథయాత్ర నిర్వహించినట్లు హైదరాబాద్ లో కూడా భక్తులు చారిత్రాత్మక ఘట్టంగా నిర్వహించాలన్నారు. యాత్రలో కమిటీ సలహాదారు చంద్రకాంత్ దకోటియా. కన్వీనర్లు అమిత్ అగర్వాల్, రాంనిరంజన్ అగర్వాల్, సంతోష్ అగర్వాల్, నర్సింగ్ జైస్వాల్, జీవన్ భాటి, అభిషేక్ శర్మ, సుశీల్ అగర్వాల్, గోవింద్ పొద్దార్, శ్రీశ్యామ్ మందిర్ సేవా సమితి అధ్యక్షులు చంద్రకాంత్ దకోటియా, ఉపాధ్యక్షులు కృష్ణ కుమార్ బడేగావ్‌వాలే, కార్యదర్శి ఇంద్రకరణ్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శులు రామ్‌దేవ్ అగర్వాల్, రాజ్‌కుమార్ విగ్, కోశాధికారి కపిల్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక మున్సిపాలిటీలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం తథ్యం

**మంత్రి జి వివేక్ వెంకటస్వామి**

కూకట్ పల్లి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక మున్సిపాలిటీలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కైవసం చేసుకుంటుందని మంత్రి జీ వివేక్ వెంకట స్వామి అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా గజ్వేల్ నియోజకవర్గం లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్న ఘనత కెసిఆర్ కుటుంబానిదే అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ని అత్యంత కీలకమైన నియోజకవర్గం గజ్వేల్ నియోజకవర్గం ( కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం)ఇంతటి ప్రతిష్టాత్మకమైన గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని తూప్రాన్ మున్సిపాలిటీకి టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ను అబ్జర్వర్ గా నియమించడం ఇచ్చిన బాధ్యతను నెరవేర్చే క్రమంలో బండి రమేష్ తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో శనివారం , ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. శ్రీశైలం గౌడ్, గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ నర్సారెడ్డి తో పలు కార్నర్ మీటింగ్ లో పాల్గొనడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అందరితో మాట్లాడి ప్రచార శైలిని తెలుసుకుని తగిన సూచనలు ఇచ్చి వారికి దశదిశ నిర్దేశించడం జరిగింది. తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో ని మొత్తం16 వార్డులు కాగా , అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తధ్యమని బండి రమేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్



కాంగ్రెస్ పార్టీ మాజీ కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతీ నగర్ గౌడ సంఘం అధ్యక్షులు గంట శ్రీనివాస్ గౌడ్, గోపాల్ చౌదరీ, రంగా మోహన్, కిల్లారి బాబు, మధు, మోతేపల్లి శివకుమార్, శివ చౌదరీ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# హాస్టల్స్ కట్టకుంటే ప్రజా భవనాన్ని కబ్జా చేస్తాం

**మొదటి పేజి తరువాయి :** తెస్తానని చెప్పారు. ప్రభుత్వ భూములను అమ్మి పాలన చేస్తున్న ప్రభుత్వాలు, హాస్టల్ భవనాలకు సొంత స్థలాలు ఎందుకు కేటాయించాలని నిలదీశారు. బలహీన వర్గాల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. రూ .8వేల కోట్ల ఫీజు బకాయిలను సైతం చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. విద్యార్థుల పాకెట్ మనీ పెంచాలని అమ్మాయిలకు రూ .1000 అబ్బాయిలకు రూ .500 వరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉన్నతస్థాయి కమిటీ వేసి హాస్టల్లో పరిస్థితులపై సమగ్ర రిపోర్టు తయారు చేయాలని అన్నారు. మౌలిక వసతులు, పక్కా హాస్టల్ లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ప్రకారం నిర్మించాలని డిమాండ్ చేశారు. బలహీన వర్గాల విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రలను రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్వరమే హాస్టల్లో నిర్మాణానికి పూనుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బీసీ నేతలు రాజేందర్, అనంతయ్య, శివకుమార్ యాదవ్, మల్లేష్ యాదవ్ ,పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరమార్శ



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 08) : మండల పరిదిలోని వెల్‌జాల్ గ్రామానికి చెందిన వద్దే బాల మ్మ గత వారం రోజుల క్రితం సహదేవి సముద్రం చెరువులోపడి మృతి చెందింది. బాలమ్మ మృతి విష యం స్థానిక నాయకుల ద్వార తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ అధ్యాక్షులు డోకూరి ప్రభా కర్‌రెడ్డి, బాదిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు త వంతు సహకారంగా మృతు రాలి కుటుంబానికి 3వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా లింగరావుపల్లి సర్పంచ్ శతాబ్ది టౌన్‌షిప్‌చైర్మెన్ కాసు శ్రీనివాస్‌రెడ్డి మృతిరాలి కుటుంబానికి మనోధైర్యాన్ని అందిస్తు బాదిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తు తన వంతు సహకారంగా 4వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రంలో మాజీ ఎంపిటీసి అంబాజీ, నాయకులు వద్దే రాజు, పులిజాల విష్ణు, లకుమల్ల అజయ్, వద్దే రాము, భీమయ్య, కృష్ణయ్య, శ్రీకాంత్, రవి, పాల్గొన్నారు.

# ఆర్యసమాజ్ కృష్ణమూర్తి శ్రద్ధాంజలి సభలో బండారు దత్తాత్రేయ, రవిప్రసాద్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి ఆర్యసమాజ్ వ్యవస్థాపకులు స్వర్గీయ కృష్ణూర్తి శ్రద్ధాంజలి సభలో పాల్గొని నివాళులర్పించిన బండారు దత్తాత్రేయ. ఈ కార్యక్రమంలో చిదానంద సరస్వతి, నిర్మల భారతి, బ్రహ్మానంద స్వామిజి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ బలం

**మొదటి పేజీ తరువాయి :**

కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలతో పేదల చెంతకు ప్రజా పాలన చేరుతోందని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనతో పోలిస్తే రాష్ట్రంలో వెయ్యిరెట్ల అభివృద్ధి జరుగుతోందని, గ్రామాలుపట్టణాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వంలో పుష్కలంగా నిధులు మంజూరవుతున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, మహిళలకు వడ్డీలేని రుణాలు, విద్యావైద్య రంగాల అభివృద్ధికి చేస్తున్న కృషిని మంత్రి వివరించారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమం అందించాలనే సంకల్పంతో ఆరు గ్యారంటీలను అమలు చేస్తోందని కొనియాడారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మీ పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారంలో ఇస్నాపూర్ మున్సిపాలిటీలోని 1 నుంచి 26వ వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కావలి పద్మ, రెడ్డి ప్రణీత, కంజర్ల శ్రీవాణి, నీలం కవిత, జ్యోతి సంగన్నగారి, సుంకరి రవీందర్, ముత్యాలు కల్లూరి, పటోళ్ల మాధవి, మంజలి అలివేణి, కొత్తగాది హనుమంత్, బురిగారి శోభ, గడ్డం శ్రీశైలం, గౌండ్ల భారతి, గడ్డం బాలమణి, కుమ్మరి నారాయణదాసు, కమ్మి రెడ్డి శరత్ చందర్ రెడ్డి, కేతావత్ వెంకటేష్, మన్నె రాఘవేంద్ర, లచ్చగౌని సరిత, జ్యోతి లక్ష్మారెడ్డి, బురిగారి అంజిరెడ్డి, గంగానోల్ల మల్లేశ్వరి, పెద్దబోదుల యాదయ్య, పెలిమేలి యదలక్ష్మి, సందీప్ వర్ధన్ గౌడ్, భూయాన్కర్ నందీశ్వర్ తదితరులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# వార్డు సభ్యునికి స్నేహితుల ఘన సన్మానం

మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 08) : ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు సభ్యునిగా ఘన విజయం సాధించిన దాసరి కృష్ణను అతని స్నేహితులు ఘనంగా సన్మానించారు. మండలంలోని నోముల గ్రామంలో ఆదివారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో కృష్ణను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల మద్దతుతో విజయం సాధించిన మిత్రుడు కృష్ణ ప్రజా సేవలో ముందుండాలని, వార్డు అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని స్నేహితులు ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు మర్యాల బాలకృష్ణ, చింతకింది శంకర్, నల్ల రంజిత్ కుమార్, మంగళారం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF**
**PRL. JUNIOR CIVIL JUDGE**
**MEDCHAL – MALKAJGIRI**
**DISTRICT AT MEDIPALLY**
**O.S.NO. 15 OF 2026**

**BETWEEN:**
Kondala Ahalya Bai,
W/o: K.V. Narasimha Reddy &
4 others
**....PlaintiSs**
**AND**
1.The Ghatkesar Municipality,
Medchal – Malkajgiri District
At Ghatkesar, Rep. by its
Commisioner & another
**To**
**All concerned**
**....Defendants**

The PlaintiSs have filed the above suit to declare them as legal heirs of deceased Kondala Venkata Narasimha Reddy, S/o: Kondala Krishna Reddy, who died on 02-03-2013 at Edulabad Village, Ghatkesar mandal, MedchalMalkajgiri District. The above case is posted to 03-03-2026. Those who are having any objections in the above suit, they may appear before the Hon'ble Court on 03-03-2026 at 10:30 AM and file an objection. If the objections are not received, then the court may proceed with the case.

**(By order of the Hon'ble Court)**
**Ch. Srinivasa Murthy**
Advocate
Jwala Kishen Residency,
2-1-288/103,
Nallakunta
Hyderabad
**9246548200**

# డైరీ ఆవిష్కరణ!




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గంగ నది ఎంత పవిత్రమో అంతే గంగపుత్రులు కూడా పవిత్రులని, వారు సమాజానికి సేవచేసే గొప్ప వ్యక్తులని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. విద్యతోనే గౌరవం, కీర్తి దక్కుతాయని పేర్కొన్న ఆయన గంగపుత్ర చిన్నారులందరికీ నాణ్యమైన విద్య అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.
గంగపుత్ర సంఘం తరపున ఉచిత విద్యతో పాటు హాస్టల్ సౌకర్యాలు కల్పించి పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా ఎదగాలంటే దళారుల వ్యవస్థను అరికట్టాలని, ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరేలా చూడాలని చెప్పారు. రాజకీయాల్లో గంగపుత్రుల పాత్ర మరింత పెరగాలని ఆకాంక్షించిన దత్తాత్రేయ ఎనిమిది నుంచి పది మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి అడుగు పెట్టే స్థాయికి రావాలని అన్నారు. యువత సేవా దృక్పథంతో రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు నిబద్ధతతో పని చేయాలని సూచించారు. తెలంగాణ గంగపుత్ర సంఘం 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం సాయంత్రం హైదరాబాదు బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగపుత్రుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సంఘం చేస్తున్న సేవలను నాయకులు ప్రశంసించారు. విద్య, ఉపాధి, సంక్షేమ కార్యక్రమాల్లో మరింత ముందుకు సాగాలని వారు సూచించారు.

## మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఎం ఎస్ ఎం ఈ ఉమెన్ ఎంపవర్మెంట్ ఆల్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ వివి లక్ష్మీ వాణి అన్నారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఆదివారం ఉమెన్ ఎంటర్ప్రెనర్స్ అసోసియేషన్ ఫర్ ఎం ఎస్ ఎం ఈ డెవలప్మెంట్, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ మోటివేషన్ క్యాంపెయిన్ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను ఉపయోగించుకొని పారిశ్రామిక రంగంలో మహిళలు అగ్రస్థానంలో నిలిచేందుకు కృషి చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ కుమార్ కడేల్, ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్ సుగంద్, ట్రెజరర్ విష్ణు కుమార్ జింగ్యా, నిర్వాహకులు రవి కుమార్ ఆసత్, శాంతి కుమార్ మిరిండియా, నరేంద్ర కుమార్ రాజోరియా తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారం!!:



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బీజేపీ కరీంనగర్ లో ప్రచారం లో అన్ని పార్టీల కంటే ముందే ఉంది. మహిళా కార్యకర్తలు ఉదయం నుండే అభ్యర్థులకు ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇది 9 వ డివిషన్ బీజేపీ కార్య కార్యకర్తల కోలాహలం. సరిత, మమత, వసంత, రజిత, లావణ్య, రమ్య మొదలగు బీజేపీ కార్యకర్తల తో కరీంనగర్ 9 వ వార్డు బీజేపీ అభ్యర్థి బండారి గాయత్రి దేవి మరియు జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి. ప్రచారం లో స్వీయ చిత్రం తీసుకుంటున్న బీజేపీ

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR (O/o DISTRICT REGISTRAR OF CHITS) T.G.H.B COMPLEX, Ist FLOOR, M.J.MARKET CIRCLE. AT: HYDERABAD-500001. A.B.R./ C.F No:476 OF 2024.**

**BETWEEN:**
M/s. Shriram Chits India Pvt Ltd., (Formerly Shriram Chits Pvt Ltd) Secunderabad Branch, Rep by it's G P A Holder Cum SENIOR MANAGER, Mr.Asgar Abbas, S/o,Md.Mazhar Hussain, aged about.40 years

**.....DISPUTANT**

**AND**

1. Mr.A.Bhavani Prakash Nayak, S/o,A.Ramulu Nayak, aged about.30 years, Occ: Sr.Support Officer, O/o,24-7 INTOUCH India Pvt Ltd # 4th 5th Maximus Towers 2A Raheja Mindspace IT Park Madhapur, HITEC City, Hyderabad-500081 R/o,H.No.10-5-413/33/9, Sainagar, Tukaramgate, North Lallaguda, Secunderabad-500017.
2. Mr.Kasogi Satish, S/o,K.Nagesh, aged about.35 years, Occ: Police Constable, O/o,Reserve-PC, Govt Of Telangana, Hyderabad. Emp. No. 2608505. R/o,H.No.Flat.No.202, Pretivi Enclave, East Nehrunagar, Marredpally, Secunderabad. And R/o,H.No.10-5-807/2, Sainagar, Tukaramgate, North Lallaguda, Secunderabad-500017.
3. Mr.P.Sai Kumar Naidu, S/o,P.Vijay Babu, aged about.30 years, Occ: Data Associate Operations, O/o, Openenvoy Labs Pvt Ltd # D-904, Aparna Cyber Life, Nallandla, Lingampally, Ranga Reddy.Dist-500019. R/o,H.No.10-5-411, Near Indira Gandhi Statue, Vaddar Basthi, , Tukaramgate, North Lallaguda, Secunderabad-500017.
4. Mr.D.Sravan Kumar, S/o,D.Sambaiah, aged about.20 years, Occ: Customer Service Professional O/o,SYKES Business Services Of India Pvt Ltd # Building 1 K.Raheja I.T. Park, 6/F, Building #12B, Hitech City Rd, Mindspace, Phase 2, HITEC City, Hyderabad-500081 R/o,H.No. 10-5-413/33/10, Sainagar, Tukaramgate, North Lallaguda, Secunderabad-500017.

**.....Opponents**

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.8,72,260-00 (Eight Lakhs Seventy Two Thousand Two Hundred And Sixty Only). the same is posted to Date: 24-02-2026 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator O/o,DISTRICT REGISTRAR OF CHITS /Arbitrator, # T.G.H.B COMPLEX, Ist FLOOR, M.J.MARKET CIRCLE. AT: HYDERABAD-500001. at 12.00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the will be heard and decided exparte.

(By **ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**

**SANJAY CHILAKAMARRI.**
ADVOCATE,
(TG/292/1991) Room.No.15,2nd Floor,
Srinath Commercial Complex,
S.D.ROAD,SECUNDERABAD-03.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR (O/o DISTRICT REGISTRAR OF CHITS) T.G.H.B COMPLEX, Ist FLOOR, M.J.MARKET CIRCLE. AT: HYDERABAD-500001. A.B.R./ C.F No: 655 OF 2024.**

**BETWEEN:**
M/s. Shriram Chits India Pvt Ltd., (Formerly Shriram Chits Pvt Ltd) Marredpally Branch, Rep by it's G P A Holder Cum SENIOR MANAGER, Mr.Asgar Abbas, S/o,Md.Mazhar Hussain, aged about.40 years,

**.....DISPUTANT**

**AND**

1. Mr.M.Chandra Shekar, S/o, M.Gangaiah, aged about 48. years, Occ: Operator, ID.No.700626. O/o, Super Max Personal Care Pvt Ltd # Jeedimetla, Medchal-Malkajgiri-District-500055. R/o, H.No.9-98, Sanjay Gandhi Nagar, Shapur, IDA Jeedimetla, Medchal-Malkajgiri-District-500055.
2. Mr.Pathakala Padma Rao, S/o,P.Babanna, aged about.50 years, Occ: Forest Range Officer, ID.No.2015323. O/o, District Forest Officer, Govt Of Telangana, Forest Dept, Nizamabad (North), Nizamabad-503001. R/o, H.No.11-1-1294, Panchayathi Raj Colony, Kanteshwar, Nizamabad-503001.
3. Mr.Syed Moizuddin, S/o,Syed Gousuddin, aged about.54 years, Occ: Asst, ID.No. 700273, O/o, Super Max Personal Care Pvt Ltd # Jeedimetla, Medchal-Malkajgiri-District-500055. R/o,H.No.8-4-544/5/6/A, Sultana Nagar, Near Momadiya Masjid, Erragadda, Sanathnagar, Hyderabad-500018.
4. Mr.N.Veerender, S/o,N.Ramanaiah, aged about. 50 years, Occ: Operator, ID.No.700355. O/o, Super Max Personal Care Pvt Ltd # Jeedimetla, Medchal-Malkajgiri-District-500055. R/o,H.No.3-97/C/34, Quthubullapur (V & M), Medchal-Malkajgiri-District-500055.

**.....Opponents**

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.76,285-00 (Seventy Six Thousand Two Hundred And Eighty Five Only). the same is posted to Date: 24-02-2026 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator O/o,DISTRICT REGISTRAR OF CHITS /Arbitrator, # T.G.H.B COMPLEX, Ist FLOOR, M.J.MARKET CIRCLE. AT: HYDERABAD-500001. at 12.00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the will be heard and decided exparte.

(By **ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**

**SANJAY CHILAKAMARRI.**
ADVOCATE,
(TG/292/1991) Room.No.15,2nd Floor,
Srinath Commercial Complex,
S.D.ROAD,SECUNDERABAD-03.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR (O/o DISTRICT REGISTRAR OF CHITS) T.G.H.B COMPLEX, Ist FLOOR, M.J.MARKET CIRCLE. AT: HYDERABAD-500001. A.B.R./ C.F No: 656 OF 2024.**

**BETWEEN:**
M/s. Shriram Chits India Pvt Ltd., (Formerly Shriram Chits Pvt Ltd) Marredpally Branch, Rep by it's G P A Holder Cum SENIOR MANAGER, Mr.Asgar Abbas, S/o,Md.Mazhar Hussain, aged about.40 years,

**.....DISPUTANT**

**AND**

1. Mr.B.Pandu, S/o, B.Balaiah, aged about 75. years, Occ: Pensioner & House Rental, R/o,H.No.12-1-567/41, Shanthinagar, Aryanagar, North Lallaguda, Lalapet, Secunderabad-500017.
2. Mr.B.Mahender, S/o,B.Pentaiah, aged about.57 years, Occ: Track MNTR-III, O/o, Pf.No. 24206456510. Bill.No.0905301. O/o, SSE/ PW/SC, Moula-Ali Rly Station, Engineering Dept, S C Rly, Moula-Ali, Hyderabad. R/o,H.No. 12-1-569, Aryanagar, North Lallaguda, Lalapet, Secunderabad-500017.
3. Mr.M.Janaiah, S/o,M.Narasaiah, aged about.58 years, Occ: Cook, Emp.ID.No.TS701157. O/o, Osmania University, Hostels and Messes, O U Campus, Hyderabad. Emp Code:2594607. R/o,H.No. 12-1-511/10/3, Aryanagar, Shanthinagar, North Lallaguda, Secunderabad-500017.
4. Mr.K.Yadagiri, S/o,K.Misaiah, aged about. 57 years, Occ: Midical Sr H Keeping, O/o, CWM/Lallaguda, Rly Hospital/Lallaguda, S C Rly, Secunderabad. Pf.No.24310011595. Bill.No. 0905570. R/o,H.No. 12-1-669/27, Aryanagar, North Lallaguda, Secunderabad-500017.
5. Mr.Brahmanapally Madhukar, S/o,B.Pandu, aged about. 34 years, Occ: Cashier, Emp.No.236454. O/o, Conneqt Business Solutions Ltd, Begumpet, Hyd. R/o,H.No. 12-1-567/41 , Aryanagar, Lalapet, North Lallaguda, Secunderabad-500017.

**....Opponents**

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.38,500-00 (Thirty Eight Thousand Five Hundred Only). the same is posted to Date: 24-02-2026 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator O/o,DISTRICT REGISTRAR OF CHITS /Arbitrator, # T.G.H.B COMPLEX, Ist FLOOR, M.J.MARKET CIRCLE. AT: HYDERABAD-500001. at 12.00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the will be heard and decided exparte.

(By **ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**

**SANJAY CHILAKAMARRI.**
ADVOCATE,
(TG/292/1991) Room.No.15,2nd Floor,
Srinath Commercial Complex,
S.D.ROAD,SECUNDERABAD-03.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR (O/o DISTRICT REGISTRAR OF CHITS) T.G.H.B COMPLEX, Ist FLOOR, M.J.MARKET CIRCLE. AT: HYDERABAD-500001. A.B.R./ C.F No: HD114 OF 2025.**

**BETWEEN:**
M/s. Shriram Chits India Pvt Ltd., (Formerly Shriram Chits Pvt Ltd) Secunderabad Branch, Rep by it's G P A Holder Cum SENIOR MANAGER, Mr.Asgar Abbas, S/o,Md.Mazhar Hussain, aged about.40 years,

**.....DISPUTANT**

**AND**

1. Mr.Manthena Gopala Krishna, S/o,Manthena Rajaiah, aged about 41. years, Occ: Sales Officer, O/o, Innovative Foods Ltd # S R Nagar, Hyderabad. R/o,H.No.1-37-1616/A, Anna Nagar, Balamrai, Secunderbad-500003.
2. Mr.Nyathari Raju, S/o,N.Anjaiah, aged about.37 years, Occ: Police Constable-361, O/o, Dharmaram Police Station, Karimnagar-District. R/o,H.No.8-106, Subhash Nagar, Sultanabad, Karimnagar-District-505185.
3. Mr.Vadluri Gowri Shankar, S/o,Vadluri Rajaiah, aged about.43 years, Occ: Asst Branch Post Master, Emp.No.50042083. O/o, Post Office, Ellanthakunta-B, Karimnagar, Karimnagar-District. R/o,H.No.4-9B, Veldi, Manakondur (Mandal), Karimnagar-District-505469.
4. Mr.Vadluri Rajaiah, S/o,Vadluri Mallaiah, aged about. 57 years, Occ: Conductor, O/o, T G R T C # Karimnagar Depot, Karimnagar-District. Staff.No.319642. R/o,H.No.4-120, Veldi, Manakondur (Mandal), Karimnagar-District-505469.

**.....Opponents**

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.5,81,340-00 (Five Lakhs Eighty One Thousand Three Hundred And Forty Only). the same is posted to Date: 24-02-2026 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator O/o,DISTRICT REGISTRAR OF CHITS /Arbitrator, # T.G.H.B COMPLEX, Ist FLOOR, M.J.MARKET CIRCLE. AT: HYDERABAD-500001. at 12.00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the will be heard and decided exparte.

**(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**

**SANJAY CHILAKAMARRI.**
ADVOCATE,
(TG/292/1991) Room.No.15,2nd Floor,
Srinath Commercial Complex,
S.D.ROAD,SECUNDERABAD-03.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR (O/o DISTRICT REGISTRAR OF CHITS) T.G.H.B COMPLEX, Ist FLOOR, M.J.MARKET CIRCLE. AT: HYDERABAD-500001. A.B.R./ C.F No: HD122 OF 2025.**

**BETWEEN:**
M/s. Shriram Chits India Pvt Ltd., (Formerly Shriram Chits Pvt Ltd) Secunderabad Branch, Rep by it's G P A Holder Cum SENIOR MANAGER, Mr.Asgar Abbas, S/o,Md.Mazhar Hussain, aged about.40 years,

**.....DISPUTANT**

**AND**

1. Mr.Kadiyam Rama Krishna, S/o,Late.K.Satish Kumar, aged about 29. years, Occ: Business,Emp.No.676265. M/s, General Mills (India) Pvt Ltd # Cheeriyal Main Rd, Chiryala Village, Medchal-Malkajgiri-Dist-501301. R/o,H.No.16-2-835/30, Flat.No.101, S.S.Lakshmi Nivas, Saidabad Colony, Saidabad, Hyderabad-500059.
2. Mr.Kadiyam Raja Arvind, S/o,Late.K.Satish Kumar, aged about.31 years, Occ: Sales Executive-TT-Hyd, Emp.No.70006847. O/o, Mondelez India Foods Pvt Ltd # JF3M+457, Seethariguda, Medchal-Malkajgiri-Dist-501401. R/o,H.No.16-2-835/5/23/B, APHB Colony, Saidabad Colony, Saidabad, Hyderabad-500059.
3. Mr.T.Srinivas Prasad, S/o,T.Subba Rao, aged about.25 years, Occ: Territory Sales Incilarge, Emp.No.AMC/CKEI/2114. O/o, Acreaty Management Consultant Pvt Ltd # 208, GK House, 187-A, Sant Nagar, East of Kailash, New Delhi, Delhi-110065. R/o,H.No.8-3169/52, Padmanagar, Borabanda, Hyderabad.-500018.
4. Mr.Maroju Devendra Pratheek, S/o,Maroju Srinivas, aged about. 25 years, Occ: Associate-I, Emp.ID.46159841. O/o, Aricent Technologies (Holdings) Ltd, # Mariner Block, Plot#17, Software Units Layout, Inorbit Mall Rd, Vittal Rao Nagar, HITEC City, Hyderabad 500081 Hyderabad. R/o,H.No.22-11, St.No.1, R K Nagar, Near Prashanthi Hospital, Malkajgiri-500047.

**.....Opponents**

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.5,06,793-00 (Five Lakhs Six Thousand Seven Hundred And Ninety Three Only). the same is posted to Date: 24-02-2026 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator O/o,DISTRICT REGISTRAR OF CHITS /Arbitrator, # T.G.H.B COMPLEX, Ist FLOOR, M.J.MARKET CIRCLE. AT: HYDERABAD-500001. at 12.00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the will be heard and decided exparte.

**(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**

**SANJAY CHILAKAMARRI.**
ADVOCATE,
(TG/292/1991) Room.No.15,2nd Floor,
Srinath Commercial Complex,
S.D.ROAD,SECUNDERABAD-03.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR (O/o DISTRICT REGISTRAR OF CHITS) T.G.H.B COMPLEX, Ist FLOOR, M.J.MARKET CIRCLE. AT: HYDERABAD-500001. A.B.R./ C.F No: HD123 OF 2025.**

**BETWEEN:**
M/s. Shriram Chits India Pvt Ltd., (Formerly Shriram Chits Pvt Ltd) Secunderabad Branch, Rep by it's G P A Holder Cum SENIOR MANAGER, Mr.Asgar Abbas, S/o,Md.Mazhar Hussain, aged about.40 years,

**.....DISPUTANT**

**AND**

1. Mrs.Rupanagudi Archana, W/o,R.Harsha, aged about 38. years, Occ: Doctor (Physiotheropy) R/o,H.No.Plot.No.276, A P S R Complex-102,Western Hills, Near Briliant Grammer School, Addagutta, Tirumalghery, Kukatpally, Hyderabad-500072.
2. Mr.Tejavath Venkateshwarulu, S/o,T.Seetha Ramulu, aged about.36 years, Occ: Sr.Manager, O/o, Canara Bank # Hyderabad-Iii MSME Sulabh, Hyderabad. Staff.No.105189. R/o,H.No.2-197, Kaikonda Gudem, Khammam (Rural), Mallemadugu, Khammam.Dist-507003.
3. Mr.Chilukuru Abhishek, S/o,Chilukuru Rama Krishna, aged about.37 years, Occ: Sr.Manager, O/o, Canara Bank # Neyeem Nagar Branch, Hyderabad. Staff.No.98391. R/o,H.No.11-11-118, Flat.No.204, Vaishnavi Meadows, New Indira Nagar Colony, Saroornagar, Ranga Reddy.Dist-500035.
4. Mr.Bobbili Harish, S/o,Bobbili Rama Krishna, aged about. 34 years, Occ: Business, R/o,H.No.Flat.No.A-1004, Jewel Heights Apts, Kukatpally, Medchal-Malkajgiri-Dist-500072. And R/o,H.No.Flat.No.102, Sri Gayathri Residency, Vayushakti Nagar, Hyderabad-500018.

**.....Opponents**

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.5,18,535-00 (Five Lakhs Eighteen Thousand Five Hundred And Thirty Five Only). the same is posted to Date: 24-02-2026 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator O/o,DISTRICT REGISTRAR OF CHITS /Arbitrator, # T.G.H.B COMPLEX, Ist FLOOR, M.J.MARKET CIRCLE. AT: HYDERABAD-500001. at 12.00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the will be heard and decided exparte.

**(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**

**SANJAY CHILAKAMARRI.**
ADVOCATE,
(TG/292/1991) Room.No.15,2nd Floor,
Srinath Commercial Complex,
S.D.ROAD,SECUNDERABAD-03.

**BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR (O/o DISTRICT REGISTRAR OF CHITS) T.G.H.B COMPLEX, Ist FLOOR, M.J.MARKET CIRCLE. AT: HYDERABAD-500001. A.B.R./ C.F No: HD 124 OF 2025.**

**BETWEEN:**
M/s. Shriram Chits India Pvt Ltd., (Formerly Shriram Chits Pvt Ltd) Secunderabad Branch, Rep by it's G P A Holder Cum SENIOR MANAGER, Mr.Asgar Abbas, S/o,Md.Mazhar Hussain, aged about.40 years,

**.....DISPUTANT**

**AND**

1. Mr.Chindas Narsing Rao, S/o,Late.Chindas Krishna, aged about 35. years, Occ: Business (Eletrical), R/o,H.No.10-4-C/539,Lohiya Nagar, Addagutta,East Marredpally, Secunderabad-26.
2. Mr.Sudhagani Venu Kumar, S/o,Sudhagani Ramulu, aged about.36 years, Occ: Police Constable-AR-10248, O/o, AR Hyderabad City Police, D-CAR HQRS, Hyderabad. R/o,H.No. 10-4-C/1047, Addagutta, East Marredpally, Secunderabad-500026.
3. Mr.Nalagondla Thirupathi, S/o,Nalagondla Shankaraiah, aged about.43 years, Occ: P H Worker, Emp.No.17495. O/o, G H M C, Health Section, Circle.No.1, Kapra, Hyderabad. R/o,H.No.17-148/2, G P J 123, Plot.No.40, Devender Nagar, Near Water Tank, Shamirpet, Medchal-Malkajgiri-District-500087.
4. Mr.Nalagondla Satyanarayana, S/o,Nalagondla Shankaraiah, aged about. 41 years, Occ: Proprietor, M/s, Manasa Printer # 1-6-174/22/H/34, Bapuji Nagar, Musheerabad, Hyderabad-500020. R/o,H.No.1-6-174/22/H/34, Bapuji Nagar, Musheerabad, Hyderabad-500020.
5. Mr.Kandgule Atma Ram, S/o,Late.Kandgule Shankar Rao, aged about. 52 years, Occ: Proprietor, M/s, Om Sai Agra Chat Bhandar # 8-3-87, Ist Floor, Second Bazar, Secunderabad-500003. R/o,H.No.9-3-820/1, Santhoshimatha Temple, Regimental Bazar, Secunderabad-03.

**.....Opponents**

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.5,37,235-00 (Five Lakhs Thirty Seven Thousand Two Hundred And Thirty Five Only). the same is posted to Date: 24-02-2026 for your appearance before the office of Deputy Registrar of Chits/Arbitrator O/o,DISTRICT REGISTRAR OF CHITS /Arbitrator, # T.G.H.B COMPLEX, Ist FLOOR, M.J.MARKET CIRCLE. AT: HYDERABAD-500001. at 12.00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the will be heard and decided exparte.

**(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)**

**SANJAY CHILAKAMARRI.**
ADVOCATE,
(TG/292/1991) Room.No.15,2nd Floor,
Srinath Commercial Complex,
S.D.ROAD,SECUNDERABAD-03.

# కళాకారుల బంధు రమణా చారి


## • ప్రముఖ నటుడు మురళీ మోహన్ • జాన పద కళాకారుల సంక్షేమానికి 5 లక్షల సహాయం



రవీంద్ర భారతి మేజర్ న్యూస్ 8: ప్రభుత్వ అధికారిగా ఏ పదవిలో ఉన్న ప్రజలకు ప్రత్యేకించి కళాకారుల శ్రేయస్సుకు పరిపాలనా దక్షతతో వారికి మేలు చేయగల నేర్పు రమణా చారికే ఉందని ప్రముఖ నటుడు మురళీ మోహన్ అన్నారు . సినీ టివి నటులకు ఇచ్చిన మాదిరిగానే నాటక రంగ కళాకారులకు నంది అవార్డులు ప్రకటించేందుకు ఆయన ఫిల్మ్ డెవలప్మెంట్ కమిషనర్ గా తన ఛైర్మెన్ గా ఉన్న సమయంలో అప్పటి ముఖ్య మంత్రిని ఒప్పించి నిర్వహించిన తీరును ఆయన వివరించారు రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై సత్కలభారతి, యువకళా వాహిని, తెలంగాణ జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో విశ్రాంత ఐఏఎస్ ఉన్నతాధికారి డాక్టర్ కెవి రమణ చారి 75వ జన్మ దినోత్సవ వేడుకలు వివిధ జానపద కళా రూపాల కళాకారులు ప్రదర్శనలుతో రస భరితంగా జరిగాయి . కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మురళీ మోహన్ పాల్గొని రమణాచారి దంపతులను సత్కరించి మాట్లాడారు. ఎందరో ఐఏఎస్ పదవులలో రిటైర్డ్ ఆయన వారు విశ్రాంత జీవనం కొనసాగిస్తున్నారని, కానీ రమణాచారికి కళాకారులపై ఆదరణ ఆయనకే దక్కుతుందన్నారు. ప్రభుత్వం గద్దర్ పేరిట సినీ రంగానికి ఇస్తున్న అవార్డుల మాదిరిగానే నాటక రంగానికి కూడా అవార్డులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. జాన పద కళాకారుల సంక్షేమానికి తనవంతుగా రూ . 5 లక్షల రూపాయలు రమణాచారి కి అందిస్తానని మురళీ మోహన్ ప్రకటించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి మాట్లాడుతూ.. చెదిరిపోయిన తెలంగాణ జాన పద కళలను ఒడిసి పట్టుకున్న కళా హృదయుడు రమణా చారి అన్నారు . ఆయన కళలు సాహిత్యాన్ని ప్రేమించినందునే అధికారంలో లేకున్నా వారికి అండగా నిలుస్తున్నారు అని చెప్పారు. సాంస్కృతిక ప్రియుడు సారిపల్లి కొండల రావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ.. తనకు మార్గదర్శి రమణాచారి అని పేర్కొన్నారని . ఆయన సూచన మేరకు జానపద కళాకారులకు ఆర్థిక సహాయం అందిస్తున్నానని తెలిపారు . తన తుది శ్వాస ఉన్నంత వరకూ కొనసాగుతుందని తెలిపారు. వేదిక పై ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ వోలేటి పార్వతీశం, సాహితీ ప్రియుడు బూరుగుపల్లి వ్యాస కృష్ణ తదితరులు పాల్గొన్నారు . యువ కళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీ నారాయణ స్వాగతం పలికిన సభలో సత్కాలాభారతి గంజి సత్యనారాయణ కార్యక్రమ నిర్వహణ చేశారు. జాన పద కళాకారుల రాష్ట్ర అధ్యక్షుడు వంగా శ్రీనివాస్ గౌడ్ కళా ప్రదర్శనకు సారథ్యం వహించారు.

## నాణ్యమైన వస్త్రాలకు పేరేన్నికగన్న రామ్ రాజ్ కాటన్ : ఎమ్మెల్యే వివేకానంద

నిజాంపేట్ మేజర్ న్యూస్ : నాణ్యమైన వస్త్రాలకు పేరేన్నికగన్న రామ్ రాజ్ కాటన్ ఎంతో విశిష్టమైందని బి.ఆర్.ఎస్.ఎల్పీ. విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ కొనియాడారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని బాచుపల్లి ప్రాంతంలో జాలీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రామరాజు కాటన్ షోరూంను బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికంగా ఇలాంటి వ్యాపార సంస్థలు ప్రారంభమవడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. వ్యాపార రంగంలో పెట్టుబడులు పెరగడం వల్ల ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు, రాఘవేంద్రరావు, సుజాత, బొర్రా దేవి చందు, మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాసరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్,



సీనియర్ నాయకులు బొబ్బా శ్రీనివాస్, సాంబశివ రెడ్డి, శ్రీకర్ గుప్తా, జశ్వంత్, స్వామి, ప్రదీప్, వైయస్సార్, నరసింహా రాజు, ప్రసాద్, మెహబూబ్, ఆనంద్ రెడ్డి, మహిళా నాయకులు లలిత, కృష్ణ మంజరి తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారతీయ మజ్దూర్ సంఘ్ త్రైవార్షిక మహాసభలు

## పూరిలో ఘనంగా ముగింపు



దుండిగల్ మేజర్ న్యూస్ : అఖిల భారతీయ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) త్రైవార్షిక మహాసభలు ఈ నెల 6వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఒరిస్సా రాష్ట్రంలోని పూరి నగరంలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ మహాసభల సందర్భంగా కార్మికులకు సంబంధించిన జాతీయ, అంతర్జాతీయ స్థాయి అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపి పలు విధానపరమైన కీలక తీర్మానాలను ఆమోదించారు. అంతేకాకుండా నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పలు దేశాల ప్రతినిధులతో పాటు అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) కార్యదర్శి పాల్గొనడం ద్వారా ఈ సమావేశాల ప్రాధాన్యత మరింత పెరిగింది. మహాసభలలో నిర్వహించిన నూతన కమిటీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఎస్. మల్లేశంని జాతీయ ఎంబీఎస్ అధ్యక్షులుగా, సురేందర్ పాండేని ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలతో సంస్థాగత స్థిరత్వం మరింత బలోపేతం అయిందని నాయకులు తెలిపారు. ఈ మహాసభలకు తెలంగాణ రాష్ట్రం నుంచి 100 మంది ప్రతినిధులను ఆహ్వానించగా, అందులో 95 మంది పురుషులు, 17 మంది మహిళలు పాల్గొన్నారు. జాతీయ ఈపీఎఫ్ఓ బోర్డ్ ట్రస్టీగా కూడా ఉన్న తెలంగాణకు చెందిన ఎస్. మల్లేశంని జాతీయ బిఎంఎస్ అధ్యక్షులుగా ఎన్నుకున్న సందర్భంగా బిఎంఎస్ తెలంగాణ ప్రాంత కార్యదర్శి రమేష్, మేడ్చల్ జిల్లా బీజేపీ ఇన్‌చార్జి, మాజీ మంత్రి డా. మల్లారెడ్డి, దుండిగల్ సర్కిల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణా రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా కట్ట మైసమ్మ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం కట్ట మైసమ్మ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర వేడుకలు ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు స్థానిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఈ జాతర వేడుకల్లో పాల్గొని, ఆ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కట్ట మైసమ్మ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు స్థానిక డివిజన్ కాంగ్రెస్ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## చాణక్య హై స్కూల్, విద్యార్థుల అద్భుత ప్రతిభ



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: అశోక్ మెమోరియల్ ఛాణక్య హై స్కూల్ విద్యార్థులు డీయూ స్పోర్ట్స్ అకాడమీ, ఇండియా (డ్రాగన్ కుంగ్-ఫూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ) ఆధ్వర్యంలో నిర్వహించిన మేరా యువ భారత్, రంగారెడ్డి – – తెలంగాణ ఆల్ డిస్ట్రిక్ట్ లెవల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో మా విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి 12 ప్రథమ స్థానం, 4 ద్వితీయ స్థానం, 4 తృతీయ స్థానం సాధించి పాఠశాలకు ఘనమైన గౌరవాన్ని తీసుకువచ్చారు. ఈ పోటీలను మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మాస్టర్ ఉదయ్ సార్ సమర్థవంతంగా నిర్వహించారు. అంతర్జాతీయ క్రీడాకారుడు, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ మరియు బంగారు పతక విజేత అయిన మాస్టర్ ఏ. నాగరాజు శిక్షణ మార్గదర్శకత్వంలో విద్యార్థులు ఈ విజయాలు సాధించడం విశేషం. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి వనజా అల్వాల గారు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ముదిరాజ్ క్యాలెండర్ ఆవిష్కరణ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గ ముదిరాజ్ సంక్షేమ సంఘం చూర్మన్ సంజీవ్ ముదిరాజ్, అధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి సతీష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ క్యాలెండర్ ఆవిష్కరణ సికింద్రాబాద్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేకల సారంగపాణి, సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజుల ఐక్యమత్యంగా ఉండి వారి హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని ముదిరాజుల సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి ముదిరాజ్ క్యాలెండర్లను ముదిరాజు సంక్షేమ సంఘం నాయకులు ద్వారా పంపించడం జరిగింది. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో గణేష్ ముదిరాజ్, మేకల కీర్తి హర్షకిరణ్, చందర్ ముదిరాజ్, నాగేష్ ముదిరాజ్, సుక్క గణేష్ ముదిరాజ్, హనుమంతు ముదిరాజ్, మధు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ధర్మశాస్త్ర సేవసమితి ఆధ్వర్యంలో అన్నదానం




సీతాఫలమండి, మేజర్ న్యూస్: అయ్యప్ప ధర్మశాస్త్ర సేవ సమితి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ ఆస్పత్రుల ప్రాంగణాల్లో సుమారు 350 మంది అన్నార్తులు, అభాగ్యులు, రోగి సహాయకులకు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత పదేళ్లుగా అనేక సామాజిక, ఆధ్యాత్మిక సేవ కార్యక్రమాలు, నగరంలోని పలు ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టామని నిర్వాహకులు తెలిపారు. శిల్పినగర్, బోరబండ ఫేజ్–3కు చెందిన ప్రముఖ ఫైట్‌మాస్టర్ పొందర కామేశ్వరరావు కుమారి దంపతులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చింతల్ అయ్యప్ప ధర్మశాస్త్ర సేవ సమితి అధ్యక్షులు, కార్యదర్శులు వెంకటేష్, పుల్లారావు, సమితి ప్రతినిధులు కేవి రాజేంద్ర ప్రసాదరావు, సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

- ఏడాది మొత్తం ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఆలయ ప్రత్యేకత
- కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా ప్రసిద్ధికెక్కిన ఆలయం
- దాతల సహకారంతో దినదినాభివృద్ధి చెందుతున్న ఆలయం





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య కనుల పండువగా జరిగిన కళ్యాణాన్ని భక్తులు తిలకించి పరవశులైనారు. 1000 సంవత్సరాల ఘన చరిత్ర గల ఈ ఆలయం తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా మునగాల మండలం బరాఖత్ గూడెం శివారులో నెలవై ఉన్నది. శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ లక్ష్మీనరసింహస్వామి లతో కలిసి కోనేరులో ప్రత్యక్షంగా వెలిసినారని చరిత్ర చెబుతుంది. దేశంలోని హిందూ దేవాలయాలైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాలలో ఈ ఆలయానికి ఒక ప్రత్యేకత ఉంది. ఏడాది మొత్తం ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనమిస్తారు. ఆలయంలో కళ్యాణ మహోత్సవ పూజా కార్యక్రమాలు మూడు రోజులు నిర్వహిస్తారు. మూడు రోజులు ముచ్చటగా నిర్వహించే తిరునాళ్ల వేడుకలను వీక్షించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రజలు తండోపతండాలుగా వస్తారు. కోనేరులో కొలువై ఉన్న స్వామి నిజరూప దర్శణ భాగ్యం ఏడాదిలో ఒక్కరోజు కలుగుతుంది. మాఘశుద్ధ పౌర్ణమి రోజు నిర్వహించే కళ్యాణానికి ముందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కోనేరులోని నీటిని తోడి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు. ఆలయం దేవదాయ ధర్మదాయ శాఖ ఆధీనంలో ఉన్నది. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ సహకారంతో పాటు దాతల సహకారం మెండుగా ఉంది . సోషల్ మీడియా, ప్రచార వేదికల ద్వారా ఆలయ ప్రతిష్టను గుర్తించి భక్తులు పెరిగారని గత ఐదు తరాలుగా స్వామి సేవలో తరిస్తున్న ఆలయ పూజారులు తెలిపారు. దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి పనులు చురుకుగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.

# షారోన్ చిల్డ్రన్ హోమ్‌లో పూర్వ ఐఏఎస్ డాక్టర్ రమణాచారి జన్మదిన వేడుకలు

## చిన్నారులకు అన్నదాన కార్యక్రమం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలోని షారోన్ చిల్డ్రన్ హోమ్‌లో పూర్వ ఐఏఎస్ అధికారి డాక్టర్ రమణాచారి 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం సహకారంతో ఆదివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కోప్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు శివప్రసాద్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బత్తూరి మోహన్ రావు మాట్లాడుతూ, పూర్వ ఐఏఎస్ డాక్టర్ రమణాచారి జన్మదిన వేడుకలను ప్రతి సంవత్సరం అనాథ పిల్లల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. డాక్టర్ రమణాచారి అనేక మంది పేదలకు నివేశ స్థలాలు మంజూరు చేసి, జీవితాల్లో వెలుగులు నింపారని వారు కొనియాడారు. అలాగే ఎంతోమందికి ఆయన చేసిన సహాయ సహకారాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. చిల్డ్రన్ హోమ్‌లోని చిన్నారులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, మంచి ఉద్యోగాలు చేసి సమాజానికి సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. భవిష్యత్తులో మీరు ఉన్నత స్థాయికి చేరినప్పుడు అనాథ పిల్లలకు సహాయ సహకారాలు అందించి వారి జీవితాలను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని పిల్లలకు వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గజవల్లి వెంకట కృష్ణ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దొడ్డి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త తరం కోసం బాల సాహిత్య కార్యశాలలు

## వినూత్న కార్యక్రమానికి సారస్వత పరిషత్తు శ్రీకారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలుగు భాష పై అభిమానాన్ని పెంపొందించి, సాహిత్య రంగానికి కొత్త తరాన్ని తయారు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాల సాహిత్య కార్యశాలలు విస్తృతంగా నిర్వహించాలని తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్ణయించింది. ఆదివారం అబిడ్స్, దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో ఈ బృహత్ కార్యక్రమాన్ని పద్మభూషణ్ డాక్టర్ కే.ఐ వరప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించింది. పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ వరప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ ఆంగ్లేయులు ముందుగా మన భాషను మన నుంచి దూరం చేసి ఆ తర్వాత సంస్కృతిని కూడా మనకు కాకుండా చేశారని అన్నారు. పాఠశాల స్థాయి నుంచి వారిలో మాతృభాషాభిమానాన్ని, సృజనాత్మక రచనాభిరుచిని కలిగించాలని అన్నారు.

ఎల్లూరి శివారెడ్డి ప్రసంగిస్తూ గత కొన్ని సంవత్సరాలుగా శాంతా వసంత ట్రస్టు సౌజన్యంతో నవంబర్,మే నెలల్లో జరుపుతున్న బాలసాహిత్య కార్యక్రమాలకు తోడు, ఇప్పుడు అట్టడుగు స్థాయి నుంచి విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు.

బాల సాహిత్యమే భావి సాహిత్యం అనే నినాదంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య స్వాగతోపన్యాసంలో తెలిపారు. తెలంగాణ పలు జిల్లాల నుంచి వచ్చిన దాదాపు 35 మంది తెలుగు ఉపాధ్యాయులు, బాల సాహితీవేత్తలు చర్చలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలియజేశారు. అభిరుచి కలిగిన విద్యార్థులను సమీకరించి వారికి పద్య,గేయ, వచన కవిత, కథ ,నవల, వ్యాసం, పుస్తక సమీక్ష, లేఖా రచన మొదలైన అంశాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. వారిచేత రచనలు చేయించి పుస్తకాలుగా ముద్రించి ఆవిష్కరించాలని కోరారు. కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీతలు డాక్టర్ దాసరి వెంకటరమణ, చొక్కాపు వెంకటరమణ, బాలసాహితీవేత్తలు గరిపెల్లి అశోక్, డాక్టర్ వి.ఆర్. శర్మ, డాక్టర్ అమరవాది నీరజ, పరిషత్తు కార్యక్రమ సలహాదారు రింగు రామ్మూర్తి మొదలైన వారు తమ అభిప్రాయాలు తెలియజేశారు. పరిషత్తు చేస్తున్న ఈ ప్రయత్నం బాల సాహిత్యవికాసానికి ఎంతో ఉపకరిస్తుందని అన్నారు.

# మాధవి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతన కమిటీ

## కార్యవర్గ సభ్యులతో కలిసి ఏకగ్రీవ ఎన్నిక



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మాధవి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం కాలనీ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా యమ్. రామ్ మోహన్ రావు, అధ్యక్షుడిగా సిహెచ్. చిన్నారెడ్డి ఎన్నికయ్యారు.

వైస్ ప్రెసిడెంట్లుగా హెచ్. రామారావు, ఏ. అనిల్, జనరల్ సెక్రటరీగా వై. రఘుకుమార్, జాయింట్ సెక్రటరీలుగా వి. మల్లికార్జున్, పి.టి.వి. సత్యనారాయణ,ట్రెజరర్‌గా సిహెచ్. నవీన్ కుమార్,జాయింట్ ట్రెజరర్‌గా ఎన్. వీర కుమార్ ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా ఏ. హనుమంతరావు, కె. బాలాజీ, ఆర్. జయపాల్ రెడ్డి, జె. సత్యనారాయణ, ఆర్. శ్రవణ్ కుమార్, వి. రాంబాబు, ఎం. సురేష్ బాబు, డి. అజయ్ కుమార్, ఆర్. అంజి బాబు, వి. శివకుమార్, యస్. చిన్నపరెడ్డి, జి. కృష్ణార్జునరావు, సిహెచ్. భాస్కర్, పి. వంశీకృష్ణ, ఈ. ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాధవి నగర్ కాలనీ అభివృద్ధి, శుభ్రత, భద్రత, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

# ప్రేమ శాంతి సామరస్యమే సందేశం!:నిరంకారి సంత్ సమాగం



ముషీరాబాద్ మేజర్ న్యూస్: దక్షిణ భారత సంత్ నిరంకారి సమాగమం 2 రోజులు ఇందిరాపార్క్ ఎన్ టీ ఆర్ స్టేడియం లో నిర్వహించారు.సద్గురు మాతా సుదీక్షా జీ మహారాజ్ / నిరంకారి రాజ పిత రమిత్ జీ పాల్గొని ప్రసంగించారు. ఫోటో ఎగ్జిబిషన్ స్ఫూర్తినిచ్చింది.భక్తి/ క్రమశిక్షణ/ అధ్యాత్మిక భావాలతో మహా సభ విజయవంతం అయ్యింది. 2000/2013 తరువాత నగరంలో సంత్ సమాగం మూడోసారి నిర్వహించారు.ప్రేమ శాంతి సామరస్యం సోదర భావం ఏకత్వం - సారత్విక సందేశాన్ని ఈ సభలు భక్తులకు అందించింది.ఆద్యాత్మికత మానవ విలువలను ఈ సభలు వ్యాప్తి చేశాయి జీవితంలో అన్ని సద్గుణాలు విస్తరించాలని మానవాళి శ్రేయస్సుకు కృషి చేయాలని దైవత్వానికి చేరే ప్రయాణాన్ని విస్తరించాలని సద్గురు మాతా సుదీక్షా జీ మహారాజ్ కోరారు.నిద్ర నుంచి మేల్కొని ఆద్యాత్మికంగా ఎదగాలని అంతరంగంలో ప్రయాణం చేసి ఆత్మను తెలుకోవాలని నిరంకారి రాజపిత రమిత్ జీ భక్తులకు సందేశం ఇచ్చారు.సహజత్వం విస్తరించాలని నేనే బ్రహ్మను -అని అనుభూతి చెందాలన్నారు.తార్కిక భ్రాం తిలో చిక్కుకోకుండా భక్తి వైపు కదలాలని కోరారు.నిరంకారుడితో మన బంధం సుస్థిరమైతే బాహ్యాంతరాల్లో విస్తరణ తథ్యం అన్నారు.సంత్ నిరంకారి మిషన్ ఈ వేడుకను నిర్వహించింది ప్రిమల్ సింగ్ సమన్వయ కర్తగా వ్యవహరించారు.హైదరాబాద్ సంఘాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.సేవలు అందించారు.

# 101వ అవార్డు అందుకున్న రాగ రంజని!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రఖ్యాత శాస్త్రీయ నర్తకి రాగ రంజని తెలుగు యూనివర్సిటీ, పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన శాస్త్రీయ నృత్య కార్యక్రమంలో తన కళాత్మక ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా శిఖరం ఆర్ట్ థియేటర్స్ సంస్థ నుండి ఆమె తన కళా ప్రయాణంలో 101వ అవార్డును అందుకున్నారు. ఇది ఆమె 100 అవార్డుల మైలురాయిని చేరుకున్న అనంతరం లభించిన గౌరవం కాగా, ఇది ఒక ముగింపు కాదని, శాస్త్రీయ నృత్యంలో తన ప్రయాణం మరింత అభిరుచి మరియు అంకితభావంతో కొనసాగుతుందని ఆమె తెలిపారు.తన ప్రయాణంలో తనకు నిరంతరం మద్దతు అందించిన ప్రతి ఒక్కరికీ ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్రీడలు అవసరం!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని ముషీరాబాద్ సమీపంలో ,,సాయి రక్ష టైక్వాండో అకాడమీ, స్వామి,ఆధ్వర్యంలో విద్యార్థులకు తైక్వాండోలో గ్రేడింగ్ కలర్ బెల్ట్,నిర్వహించారు. విజేతలకు, జనరల్ సెక్రెటరీ, మీర్ వహాజ్ అలీ ఖాన్, హైదరాబాద్ అధ్యక్షులు, బి,కృష్ణ, మాస్టర్ వెంకటేశం,సీనియర్ క్రీడాకారులకు, గ్రేడింగ్ కలర్ బెల్ట్స్ ,,సర్టిఫికెట్లను, మెడల్స్,,ప్రదానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ,తైక్వాండో క్రీడలు విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు.ఒక్కరూ ఒక్కొక్కరు , క్రీడల్లో రాణిస్తూ,రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా,60,మంది విద్యార్థులకు గ్రేడింగ్ కలర్ బెల్టను పంపిణీ చేశారు ,కార్యక్రమంలో తైక్వాండో సీనియర్ ఎగ్జామ్నేర్ , సంజయ్ సింగ్, కోచ్, అస్రాఫ్ ,లక్ష్మీనారాయణ, నరేష్,జయేంద్ర, వైష్ణవి, సాకేత్, అమృత, బ్లాక్ బెల్ట్, వాలు ,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్






జీడిమెట్ల మేజర్ న్యూస్ : గజ్వేల్, ప్రజ్ఞాపూర్ మున్సి పాలిటీలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి ఆదివారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణంలోని మల్లన్న సాగర్ నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ కాలనీల పరిధిలోని 8వ, 9వ, 10వ, 11వ, 12వ, 19వ వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మల్లన్న సాగర్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద పూర్తిస్థా యి నిధులు అందాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కా ంగ్రెస్ పార్టీని బలపర్చాల్సిన అవసరం ఉందని తెలి పారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపిం చాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మె ల్యే నర్సారెడ్డి, సిద్దిపేట డీసీసీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి, మాజీ డీసీసీబీ చైర్మన్ దేవేందర్ రెడ్డి, బండి రమేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన బోర్‌ను ప్రారంభించిన సర్పంచ్, నాయకులు

